ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 21.12.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సంక్రాంతికి రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్ధిక సాయం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు.
2. ఆంక్షలు విధించకుండ రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని బీఆర్ఎస్ శాసనసభలో డిమాండ్ చేసింది.
3. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఈ ఉదయం ఢిల్లీకి తిరిగి వెళ్లారు.
4. ప్రపంచ తొలి ధ్యాన దినోత్సవాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నారు.

---------------------------

**ASSEMBLY**

ఏడో రోజు శాసనసభ సమావేశాల్లో ఈ రోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ

నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసా పథకం కింద 12 సీజన్లలో 80 వేల కోట్ల రూపాయిలపైగా ఖర్చు చేయగా, ఇందులో 7 వేల 6 వందల కోట్ల రూపాయిలు పైగా గత ఏడాది తమ ప్రభుత్వం వచ్చాక చెల్లించినట్లు వివరించారు. సాగు చేయని భూములకు కూడా డబ్బులు అందాయని, దీంతో 21 వేల కోట్ల నిధులను వృథా అయినట్లు పేర్కొన్నారు. అందుకే, రైతుబంధు లోపాలు సరిదిద్ది కేవలం సాగు భూములకే భరోసా అందించేందుకు మంత్రివర్గ ఉపసంఘం వేశామని చెప్పారు. రైతు భరోసా అమలు వీధి విధానాలను ఖచ్చితంగా నిర్ణయించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఇప్పటికే విస్తృత చర్చలు నిర్వహించిందనీ చెప్పారు. శాసన సభ్యులు కూడా రైతు భరోసా వీధి విధానాలపై నిర్మాణాత్మక సూచనలు చేయాలని మంత్రి కోరారు.

**MSL**

-----------------------------

**BRS ASSEMBLY**

రైతు భరోసా స్వల్పకాలిక చర్చలో భాగంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు శాసనసభలో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకసారి 7 వేల 600 కోట్లు రూపాయిలను రైతు బంధు కింద ఇచ్చిందన్నారు. రైతుబంధుతోనే సాగు విస్తీర్ణం పెరిగిందని, అలాంటి రైతుబంధులో 21వేల 283 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిట్లు మంత్రి చెప్పారని, దీనిపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు. రైతుబంధు లబ్దిదారుల్లో 98 శాతం మంది సన్నకారు రైతులు

ఉండగా, అందులో 91 శాతంమంది 5 ఎకరాల లోపు ఉన్న రైతులే ఉన్నారు కాబట్టి ఆంక్షలు విధించకుండ ఈ పథఖం అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. రైతుభరోసాపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ప్రతిపక్షాలు సూచనలు ఇస్తే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటదని చెప్పారు. కాగా, ఇవాళ్టి సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్‌ను రద్దు చేశారు.

**DESK**

--------------------------------

**శాసనమండలి**

శాసన మండలి సమావేశాల్లో ఈ రోజు భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు.

**డెస్క్**

--------------------------------

**రాష్ట్రపతి**

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 5 రోజుల శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఈ ఉదయం ఢిల్లీ తిరిగి బయలుదేరి వెళ్లారు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి తిరుగు ప్రయాణం అయ్యారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, రాష్ట్ర మహిళాభివృద్ధి శాఖామంత్రి D అనసూయా సీతక్క రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. పలువురు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, DGP Dr. జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.కాగా వారంరోజుల శీతాకాల విడిదిలో, రాష్ట్రపతి సికింద్రాబాద్ లోని ప్రతిష్టాత్మక డిఫెన్స్ మానేజ్ మెంట్ కళాశాలకి ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు. రాష్ట్రపతి నిలయంలో సాధారణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన పలు సదుపాయాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఏటా శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో కొద్ది రోజులు గడిపి వెళ్తారు.

**MSL**

----------------------------

**సీఎం క్రిస్మస్**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సాయంత్రం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడకలను నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు

తెలిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు లక్డి-కా-పూల్, బషీర్‌బాగ్, ఇక్బాల్ మినార్ పరిధిలో ఆంక్షలు అమల్లో ఉన్నాయి.

**డెస్క్**

--------------------------

**నాగర్జున సాగర్**

నాగార్జున  సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో గండ్లు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు  చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ తెలిపారు. నాగార్జున సాగర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఎడమ కాల్వ పరిధిలోని 6 లక్షల 30 వేల ఎక రాలకు యాసంగి పంట కోసం ఈ నెల 15 నుంచి నీటి విడుదల ప్రారంభించినట్లు తెలిపారు.

**పీటీసీ, నల్లగొండ**

--------------------------------

**WORLD MEDITATION DAY**

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. భారత్ సహకారంతో డిసెంబర్ 21ని ధ్యాన దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ఇటీవల నిర్ణయించిన నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సాయంత్రం ప్రపంచ

తొలి ధ్యాన దినోత్సవాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధికారికంగా నిర్వహిస్తోంది. రామచంద్ర మిషన్ అధ్యక్షఉలు కమ్లేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కరీంనగర్ లో నిర్వహించిన ధ్యాన దినోత్సవంలోఅసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే సూత్రాన్ని బలంగా విశ్వసించే భారత్- ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేస్తోందని అన్నారు. ఇందుకు ధ్యానం సహకరిస్తుందని చెప్పారు.

**పీటీసీ, కరీంనగర్**

-------------------------------

**పాలమూరు మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు**

తడి, పొడి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీఈఈ) విభాగం, ఢిల్లీకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ కలిసి నిర్వహించిన సర్వేలో మహబూబ్ నగర్ పురపాలక సంఘం ఆదర్శంగా నిలిచినట్లు తేలింది. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో పురపాలక సంఘానికి అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మా ఆకాశవాణి ప్రతినిధి గోకులం రవికుమార్ తో మాట్లాడుతూ...

**Byte: 1**

---------------------------

**మంచిర్యాల- ధాన్యం**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి 51 కోట్ల 73 లక్షల రూపాయల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆ జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 41 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా... ఇందులో 9 వేల 799 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందన్నారు.

**పీటీసీ, మంచిర్యాల**

-----------------------

**సిరిసిల్లా ఆత్మహత్యలు**

గత ఇరవై నాలుగు గంటల్లో రాజన్న సిరిసిల్లలో ఇద్దరు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. సిరిసిల్ల పట్టణం బి.వై నగర్ కు చెందిన 41 ఏళ్ల నక్క శ్రీనివాస్ అనే చేనేత కార్మికుడు ఈ ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొద్ది నెలలుగా వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతో, ఉపాధి లేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా నిన్న సిరిసిల్లలోనే నేత కార్మికుడు దూస గణేశ్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.

**పీటీసీ, సిరిసిల్లా**

-------------------------------

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లా అందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ తమను వేధిస్తున్నారంటూ పాఠశాల విద్యార్థుల ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి, సమస్య పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

**పీటీసీ, సంగారెడ్డి**

--------------------------------